తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం 27 మార్చి 2026 | పేజీలు : 8




Follow :

## రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి చాటి చెప్పడానికే

# శాసనసభ్యుల క్రీడా పోటీలు

❑ ఎమ్మెల్యే ఆటలు.. సంస్కృతిగా ఉత్సాహాల నిర్వహణ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎంఎస్ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :** రాష్ట్రంలో విద్యార్థులు, యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించ బోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, క్రీడలు పాటలు, సంస్కృతిక ఉత్సాహాల నిర్వాహణ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం ఈరోజు అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ బోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్, యశస్విని రెడ్డి, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు, భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**28న ప్రారంభం**

మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.




## ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీవ్వకుండా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడి అరెస్ట్

**ఎల్లారెడ్డిపేట, మార్చి 26, (జనంసాక్షి) :** డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై మార్చి 26న ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లన్వీకుండా గురువారం తెల్లవారుజామున 4 గంటలకు రాజన్నసిరిసిల్ల అధ్యక్షులు గాంతుల మహేష్‌ను ఎల్లారెడ్డిపేట మండల పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గాంతల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి కోసం 4000 బడ్జెట్లో కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, ఉద్యోగాల భర్తీ తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని విడుదల చేయాలన్నారు. క్రీడారంగం కోసం 1000 కోట్ల నిధులు విడుదల చేసి క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఎన్నికల ముందు అధికారంలో రావటం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక యువతను పూర్తిగా మర్చిపోయిందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అనేకమంది యువత చదువుకొని నిరుద్యోగులుగానె ఉన్నారని. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల నోటఫికేషన్ విడుదలకోసం ఎదురుచూస్తూ నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యువతను, నిరుద్యోగులను ఆదుకోవాలని నోటిఫికేషన్ విడుదల చేయాలని గాంతుల మహేష్ డిమాండ్ చేశారు.



# 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలి

❑ ఏప్రిల్ 2న గ్రామ సభ నిర్వహణకు చర్యలు ❑ పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** గ్రామాలలో 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి నిర్మాణం యొక్క అసెస్మెంట్ 100% పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి ఆస్తి పన్ను తప్పనిసరిగా వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో ఉన్న వ్యాపార సంస్థల యొక్క సంపూర్ణ వివరాలు దగ్గర అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రైస్ మిల్లర్లు, ఇతర వాణిజ్య కార్యక్రమాలను మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టిసి బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు , వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందని, పెండింగ్ ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో తొలగించాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా రెగ్యులర్ పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల వద్ద చెత్త ఉంటే భారీ స్థాయిలో జరిమానాలు విధించి సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి, గ్రామ సభ లో ప్రభుత్వం గత 2 సంవత్సరాలుగా అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభ కార్యక్రమం పై ముందస్తుగానే ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 16 న మండల స్థాయిలో

మిగతా 8లో

## మున్సిపల్ అభివృద్ధికి అంచనా వ్యయం 12 కోట్ల 36 లక్షలు

ఏకగ్రీవంగా తీర్మానించిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు



**సుల్తానాబాద్,మార్చి 26 (జనంసాక్షి) :** మున్సిపల్ అభివృద్ధికి అంచనా వ్యయం 12 కోట్ల 36 లక్షల 50 వేల రూపాయల బడ్జెట్ పై కౌన్సిల్ సభ్యులు ఆమోదించి నట్లు చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన 2026 -27 ఆర్థిక సంవత్సరపు చిత్తూ అంచన బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ అంచనా బడ్జెట్ పై ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 2026-27 సంవత్సరపు మొత్తం అంచనా ఆదాయం రూ.12 కోట్ల 54 లక్షల 20 వేలు , 2026-27 మొత్తం అంచనా వ్యయము రూ.12 కోట్ల 36 లక్షల 50 వేల రూపాయల బడ్జెట్ పై కౌన్సిల్ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించి ఈ సమావేశంలో 29 అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించరు ఇందులో రానున్న వేసవికాలం దృష్ట్యా పలు వార్డులలో బోర్వెల్ వేసేందుకు పురపాలక సంఘ పరిధిలో నూతనంగా నిర్మాణం చేసిన రహదారుల పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు, పట్టణములో వీధి దీపాలకు సంబంధించిన సమస్యల పై ఈ సమావేశములో పాల్గొన్న విద్యుత్ అధికారులకు సమస్య లు పరిష్కరించేందుకు వివరించారు. పారిశుధ్య సిబ్బందికి సబ్బులు, చెప్పులు, నూనెలు అందించేందుకు ఆమోదించారు. అనంతరం పలు అంశలపై చర్చించి గ్రీవంగా ఆమోదించి తీర్మానం చేపట్టారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్,కౌన్సిలర్లు ఈర్ల స్వరూప,గాజుల రాజమల్లయ్య,కందు నూరి సమత,గరిగె శోభా రాణి,బాకం సాయి కిరణ్ ,వర ప్రదీప్ ఊట్ల,చింతల రాజు,తొర్రికొండ ప్రభాకర్,కల్వల శంకరమ్మ,అమిరిశెట్టి శ్రావణి,సిద్ధ తిరుపతి,వేగోళం పద్మ,గాదాసు మంజుల,మున్సిపల్ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో సరిపడా ఇంధన నిల్వలు

### అవసరానికి మించి నిల్వ చేయొద్దు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,ఎలాంటి కొరత లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు,వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నింపించుకు ంటున్నారని తెలిపారు.దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు .ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని,అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన

### ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై పోలీసుల సూచనలు




**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం: “అరైవ్ అలైవ్ ” కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఆధ్వర్యంలో కుందనపల్లి లోని ఐ ఓ సి ఎల్ డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ మరియు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరై ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని హామీ ఇచ్చారు.

## నేడు గంభీరావుపేట రాములోరి కళ్యాణానికి ముస్తాబైన రామాలయం



**గంభీరావుపేట మార్చి 26(జనం సాక్షి);**కోరిన కోరికలు తీర్చే కొమ్ము బంగారం గా వెలిసిన శ్రీ సీతారాముల స్వామి 700 సంవత్సరాల క్రితం రాతితో నిర్మించబడిన రామాలయం, కాకతీయుల నాటి నిర్మించబడిన దేవాలయం, 700 సంవత్సరాల నుండి వెలుగుతూనే ఉన్న అఖండ దీపం ఆ ఊరు ప్రత్యేకత, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీ సీతారాముల స్వామి దేవాలయం, సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది, బ్రహ్మోత్సవాలు భాగంగా నేడు జరగబోయే సీతారాముల కళ్యాణానికి అన్ని సౌకర్యాలతో సీతారాములస్వామి దేవాలయం ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు,

## సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో చీకటి మయంగా మారిన ఇందిరా నగర్ ప్రాంతం

- పట్టణంలోని సంతోష్ నగర్ లో వెలిగిన కొద్దిసేపటికే ఆగిపోయిన లైట్లు
- చొప్పదండిలో అసంపూర్తిగా సెంటర్ లైటింగ్ పనులు
- రెండు మూడు గంటల్లోనే ఆగిపోతున్న లైట్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**చొప్పదండి ,మార్చి 26 (జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు అసంపూర్తిగా చేయడంతో పట్టణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నుండి పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారి వరకు సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేశారు .మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సెంటర్ లైట్లు హడావిడిగా ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారి నుండి గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వరకు కొన్ని రోజుల తర్వాత సెంట్రల్ లైటింగ్లను నిర్మాణం చేసిన వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఆ ప్రాంతం చీకటి మయంగా మారడంతో రాత్రిపూట ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రారంభం చేసిన సెంటర్ లైటింగ్ లు ఎన్నికలు అయ్యి రిజల్ట్ వచ్చేంతవరకు పరిపూర్ణంగా వచ్చాయి. గత కొన్ని రోజుల నుండి సాయంత్రం సమయంలో సెంటర్ లైట్లు వెలిగి కొంత సమయం తర్వాత కొన్ని కొన్ని ప్రాంతాల్లో ఆగిపోతున్నాయి. వెలిగే లైట్లు సైతం సరైన నాణ్యత ప్రమాణం లేకుండా అమర్చడంతో లైటింగ్ పరిపూర్ణంగా రావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన నెల రోజులకే ఇలా కొన్నిచోట్ల లైట్లు ఆగిపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు .అలాగే సెంట్రల్ లైటింగ్ నిర్మాణంలో భాగంగా చేపట్టాల్సిన తారు రోడ్డు ను నిర్మాణం చేయడంలో అధికారులు ,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తుండడంతో రోడ్డుపై వెళ్లే వాహనాల తో వచ్చే దుమ్ముతో అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సెంట్రల్ లైట్ల నిర్మాణం పూర్తి చేసి తారు రోడ్డు నిర్మాణం ను తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

## సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు :రక్త దాతల సమూహ నిర్వాహకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనం సాక్షి)**డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ కామారెడ్డి రక్తదాత సమూహం ఆధ్వర్యంలోకామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన గంప ప్రసాద్ గురువారం రక్తదాతల సమూహ సభ్యులు సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రక్తదాతల సమూహ నిర్వాహకుడు డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,,అధ్యక్షులు జమీల్, అహ్మద్ లు, మాట్లాడుతూ సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు వస్తుందని,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా గంప ప్రసాద్ ఎన్నో రక్తదాన సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేయడం కోసం పనిచేయడం జరిగిందని, సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులకు రాజకీయ పదవులు రావడం అభినందనీయమని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలియజేస్తాను.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్ష వెంకటరమణ, సలహాదారులు జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలిగా శైలజ



**గోదావరిఖని, జనంసాక్షి :**గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యురాలు ,మాజీ అధ్యక్షురాలు ,న్యాయవాది చందాల శైలజ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలుగా ఎన్నికయ్యారు .జనవరి 30 న 23 మంది సభ్యుల ఎన్నిక కోసం 203 మంది న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పడగ మహిళా విభాగం నుంచి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం నిలిచి సభ్యురాలుగా ఎన్నికయ్యారు.5 ఏండ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నా రు .శైలజ అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు)మహిళా విభాగపు కన్వీనర్ గా,రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొనసాగు తున్నా రు.తన ఎన్నికకు సహకరించిన న్యాయ వాదులకు ,ఖని బార్ అసోసియేషన్ సభ్యు లకు ,ఐలు సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలి పారు. ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్ జిల్లాల నుంచి బార్ కౌన్సిల్ గా ఎంపికైన వారిలోశైలజ ఒక్కరేఎన్నికకావటం విశేషం.

## సింగరేణిని కాపాడు కుందాం

### కార్మికుల ఉద్యోగ భద్రత,హక్కులను రక్షించు కుందాం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి మనుగడ ప్రమా దకరంగా మారిందని గోదా వరి పరివాహక ప్రాంతంలో సింగరేణి సర్వే చేసిన ప్రకా రం అపారమైన బొగ్గు నిక్షే పాలు ఉన్న ప్ప టికీ నూతన బావులు తీయడం లేదని సింగరేణిని చరిత్రను సమా ధిచేసే వైపున పాలకుల విధానాలు న్నాయని కార్మికుల ఉద్యోగం ఉపాధికి తీవ్ర ప్రమాదం నెలకొందని,సింగ రేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా తీవ్రమైన నిర్బంధా న్ని ప్రయోగిస్తుందని సింగరే ణి మనుగడను కాపాడుకో వాల్సిన అవసరం,కార్మికు ల హక్కులను ఉద్యోగ భద్రతను రక్షించుకోవాల్సిన అవసరం నెలకొందని ఇందుకు సింగరేణి కార్మిక సంఘాలన్నీ ఒక తాటిమీద కు వచ్చి బలమైన ఐక్య ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు.ఐక్య ఉద్యమానికి నిర్మాణానికి ఏఐటియుసి బాధ్యతగా కార్మిక సంఘాల ని ఐక్యం చేసేందుకు పూను కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారుత్త గనులు ను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి మనుగడ,కార్మికుల సమస్యలపై ఐక్య ఉద్యమానికి ఇప్ప గత 10 నెలలుగా ప్రయత్నం చేసిందని గుర్తు చేస్తూ చేశారు.కార్మికుల సమస్యలపై, సింగరేణి మనుగడకు ఏఐటీయూసీ చేస్తున్న సేవ్ సింగరేణిజాతా నిర్వహిస్తుందని ఇది న్యాయమైనదని దీనికి ఇప్ప సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని చెప్పారు.సింగరేణి మనుగడ కోసం ఐక్యంగా అన్ని సంఘాలను కలుపుకొని బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణంకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో జనరల్ సెక్రెటరీ జే.సీతారామయ్య, ఏ.వెంకన్న,ఎండి.రాసుద్దిన్,డి.బ్రహ్మానందం,ఈదునూరి రామకృష్ణ,కాపు కృష్ణ,తోట్ల రాయ మల్లు, సంతు,సంజీవరావు,నాసర్ పాష,నరేష్,జి. నాగేశ్వరరావు, రాజేశం,తోడేటి నాగేశ్వరరావు,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు: హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలి



ముస్తాబాద్ మార్చి 26( జనం సాక్షి)హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయ కూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది.ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్ నెంబ ర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది

## డ్రైనేజీ కి మరమ్మతులు చేస్తున్న సర్పంచ్



ముస్తాబాద్ మార్చి 26( జనం సాక్షి)ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా .డ్రైనేజీ నీరు రోడ్డు మీదకు వస్తున్నది అని గ్రహించిన సర్పంచ్ బైతి దుర్గమ్మ, నవీన్ పాలకవర్గం తో కాలనీ వాసులకు ఇబ్బంది కలగకూడదు అని తక్షణమే స్పందించి 6 సిమెంట్ పైపులు తెపించి నాగుల శ్రీనివాస్ ఇంటి దగ్గర గౌడ్స్ వార్డ్ మరమ్మతులు చేయడం జరిగింది.అతితొందరలో ఇట్టి సమస్యను పారష్కరించిన గ్రామ సర్పంచ్ పాలకవర్గాన్ని కీ గ్రామ ప్రజలు అభినందించారు.

## హనుమాన్ మాలదారులకు అన్నదానం చేసిన మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు దంపతులు



ముస్తాబాద్ మార్చి 26( జనం సాక్షి)ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్లో హనుమాన్ మాలదారులకు అందరికీ నిత్య అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు జనగామ భాగ్యశ్రీ, దాదాపు 300, హనుమాన్ స్వాములకు అన్నదానం చేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో సీతారాముల కల్యాణానికి అన్నదానం చేస్తూ నా జనగామ శరత్ రావు దంపతులు వారిని ఆ దేవుడు ఎప్పుడు చల్లగా చూడాలని అనుమానస్వాములు కోరుతున్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన తోట అంగన్న



ముస్తాబాద్ మార్చి 26 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు భూస మల్లేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగన్న , ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, చికోడ్ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు 'జనం'సాక్షిగా ఊరట



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 26(జనంసాక్షి).నేడు శ్రీరామ నవమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అంచనాతో ఆలయ అధికారులు చెరువులో ని పార్కింగ్ స్థలంలో చలువ పందిర్లు వేశారు.ఈ చలవ పందిర్లలో వాహనాలు నిలుపుతున్నారని జనం సాక్షి వార్త ప్రచురించగా స్పందించిన ఆలయ అధికారులు చలువ పందిర్ల చుట్టూ భక్తుల సౌకర్యం కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## శ్రీరామ నవమి సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన ఏసీపీ



గోదావరిఖని, జనంసాక్షి :శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని వన్ టౌన్ శ్రీకోదండ రామాలయం లో రేపు జరిగే కళ్యాణం కోసం బందోబస్త్ కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్ స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా భక్తుల భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించి బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్ల ద్వారా భక్తులను సజావుగా పంపించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు .ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పండుగ వేళ శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జీడికే.2ఏ గని ఆవరణలో హెచ్ఎంఎస్ గేట్ మీటింగ్



గోదావరిఖని, జనంసాక్షి:సింగరేణి ఆర్ జీ.1 ఏరియాలోని జీడీకే. 2ఏ గని ఆవరణలో హెచ్ఎంఎస్ గురువారం గేటు మీటింగ్ నిర్వహించింది. ఈ మీటింగ్ లో కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మాట్లాడారు. జీడికే 2ఏ గనిలో ఉన్న సమస్యలు గురించి మాట్లాడుతూ లైన్ మెన్ కార్మికులకు గతంలో 30 ఎల్పీ రెల్స్ వచ్చేవి ఇప్పుడు 40 ఎల్ పీ రెల్స్ వస్తున్నాయన్నారు. దీనితో కార్మికులు పని చేయడం చాలా ఇబ్బంది గా మారిందని పేర్కొన్నారు. గతంలో లాగా 30 ఎల్ పీ రెల్స్ ఇవ్వాలన్నారు. ఎస్ డి ఎల్ యంత్రాలకు స్పేర్ పార్ట్స్ తెప్పించాలని సూచించారు.విజిలెన్స్ పేరు మీద పెండింగ్ లో ఉన్న మారు పేర్ల ఫైల్స్ ని క్లియర్ చేసి వారికి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. మెడికల్ పిట్ అయ్యి సీఎం బి టి సి ట్రైనింగ్ కంప్లీట్ చేసినా, అండర్ గ్రౌండ్ ట్రైనింగ్ కంప్లీట్ చేసినా వారికి వెంటనే ఆఫీస్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు.అండర్ గ్రౌండ్ లో పని చేస్తు సర్ఫేస్ కి వెళ్ళిన సీనియర్ కార్మికులకు వస్తే ఒకటవ కేటగిరి ఇస్తానన్నారు, కార్మికులకు బేసిక్ తగ్గుతుంది అందువలన కార్మికులు జీతం తగ్గడంవల్ల కార్మికులకు ఆర్థికం తీవ్రంగా ఇబ్బందికి గురి అవుతున్నారు. కార్మికులకు వేజ్ ప్రొటెక్షన్ ఇవ్వాలి ఇట్లా అయితే కార్మికులకు నష్టం జరగదని సూచించారు.సింగరేణి యాజమాన్యం కార్మికులకు నష్ట జరగకుండా చూడాలన్నారు.ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, ఆర్ జీ.1 వైస్ ప్రెసిడెంట్ అరెల్లి పోషం, బ్రాంచ్ సెక్రటరీ పల్లె క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ దెబ్బెట సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుమార్, జీడికే-2 పిట్ కార్యదర్శి రాంచందర్, సి హెచ్ పి పిట్ కార్యదర్శి వరప్రసాద్, జి.స్వామి,బి.సతీష్, కె.సత్తయ్య ,.ఖలీల్,రాహుల్,సుకుర్మియా,ఎ.సతీష్, శంకరయ్య. వి.ఎ తీష్ తధితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలి

### సాలూర సహకార సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్

బోధన్, మార్చి 26 ( జనంసాక్షి ) : రైతులు తప్పనిసరిగా పంట సాగు కొరకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వాడాలని, వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని సాలూర సహకార సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంచార్జ్ సీఈఓ సంజీవ్ సంఘ నిర్వహణకు సంబంధించిన జమా ఖర్చులను రైతుల సమక్షంలో వివరించారు. రైతులు పంట సాగు కొరకు రసాయన ఎరువులను వాడటం వలన చాలా మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని అందువల్ల రైతులు సేంద్రియ ఎరువులను వాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు సహకార సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రైతులచే సేంద్రియ ఎరువులనే వాడుతామంటూ ప్రతిజ్ఞ చేయించారు. రైతులు ఫామాయిల్ పంటను వేస్తే ప్రభుత్వ సహాయంగా డ్రిప్ పై 80 శాతం నుండి 100 శాతం వరకు సబ్సిడీ ఇస్తూ నిర్వహణపై కూడా సహాయం మొత్తం ఎకరాకి 40 వేల నుంచి 45 వేల వరకు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. మొ క్కజొన్న కొనుగోలు కొరకు ప్రభుత్వం గతంలో ఉన్న నియమాలను సవరిస్తూ రైతులు పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలని రైతుల సమక్షంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సహకార సంఘం ఇన్చార్జి కార్యదర్శి కందెల సంజీవ్, సంఘ మాజీ చైర్మన్ అల్లె జనార్దన్, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, సంఘ మాజీ సభ్యులు, మాజీ సీఈవో బసవంతరావు, రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు గంభీరావుపేట రాములోరి కళ్యాణానికి ముస్తాబైన రామాలయం



గంభీరావుపేట మార్చి 26(జనం సాక్షి);కోరిన కోరి కలు తీర్చే కొంగు బంగారం గా వెలి సిన శ్రీ సీతారాముల స్వామి 700 సంవత్సరాల క్రితం రాతితో నిర్మించబడిన రామాలయం, కాకతీయుల నాటి నిర్మించబడిన దేవాలయం, 700 సంవత్సరాల నుండి వెలుగుతూనే ఉన్న అఖండ దీపం ఆ ఊరు ప్రత్యేకత, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీ సీతారాముల స్వామి దేవాలయం, సీతారాముల బ్రహ్మోత్సవాలు భాగంగా నేడు జరగబోయే సీతారాముల కళ్యాణానికి అన్ని సౌకర్యాలతో సీతారాములస్వామి దేవాలయం ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు,

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కరీంనగర్ డిప్యూటీ సీఈఓ పవన్ కుమార్



గన్నేరువరం, మార్చి 26 (జనంసాక్షి):గన్నేరువరం మం డల పరిషత్ కార్యాలయమును కరీంనగర్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ టి. పవన్ కుమార్ గురువారం సందర్శించారు. ఇందులో భాగంగా కార్యాలయ రికార్డులను పరిశీలించి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ వరప్రసాద్, గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ సురేందర్, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ పిఎసిఎస్ వార్షిక ఆదాయం రూ. 40.99 లక్షల నికర లాభం

### సకాలంలో రుణాలు చెల్లించి సంఘం బలోపేతానికి సహకరించాలి

### అఫీషియల్ పర్సన్ ఇన్ ఛార్జ్ మోరె శ్రీనివాస్



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం గురువారం సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆఫిసిఅల్ పర్సన్ ఇన్ ఛార్జ్ మోరె శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్, మానిటరింగ్ ఆఫీసర్ పాకాల సురేందర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో ఆఫిసిఅల్ పర్సన్ ఇన్ ఛార్జ్ శ్రీ మోరె శ్రీనివాస్ 2025-26 వార్షిక నివేదికను చదివి వినిపిస్తూ, సంఘం సాధించిన ప్రగతిని వివరించారు. ఆర్థిక పురోగతి: 2024-25 ఆడిట్ ప్రకారం సంఘం రూ. 40,99,803 నికర లాభాన్ని గడించిందని, ఇది సభ్యులందరి సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. రైతులు తమ సాగు రుణాలను గడువులోగా రీన్యూవల్ చేసుకోవాలని, అలాగే దీర్ఘకాలిక రుణాల బకాయిలను సకాలంలో చెల్లించి సంఘం ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి తోడ్పడాలని కోరారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా రైతులకు కలిగే లాభాలను వివరిస్తూ, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సామూహిక మార్కెటింగ్ ద్వారా రైతులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో 12 కేంద్రాల ద్వారా రూ. 30.64 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని, రాబోయే రబీ సీజన్ కోసం కూడా వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మానిటరింగ్ ఆఫీసర్ పాకాల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కమాన్‌పూర్ పిఎసిఎస్ జిల్లాలోనే ఆదర్శవంతంగా నడుస్తోందని, నివేదిక ప్రకారం సంఘం బ్యాంక్ డిపాజిట్లు (రూ. 50.68 లక్షలు) కలిగి ఉండటం గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు ఇనగంటి భాస్కర్ రావు, మాజీ డైరెక్టర్లు, కమాన్‌పూర్ రామగిరి మండలాలలోని 21 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, సంఘం సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వినియోగంపై అవగాహన




**కరీంనగర్ టౌన్ మార్చి 26 ( జనం సాక్షి )** కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ విభాగం ద్వారా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నంబర్ వినియోగంపై వివరించారు. అలాగే తప్పిపోయిన పిల్లలు, ఇంటి నుండి పారిపోయిన పిల్లలు, మత్తుపదార్థాల ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతి నిధులు సాయి కిరణ్, ప్రియాంక, ట్రాఫిక్ ఎస్ఐ కానిస్టేబుల్‌లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి ) :** ఉమ్మడి కమాన్‌పూర్ మండల మాజీ ఎంపీపీ మల్యాల రామచం ద్రం గౌడ్ చిన్న కుమార్తె పడాల సుప్రజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని, బంధువులను కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ పరామర్శించి సుప్రజ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సుప్రజ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మల్యాల రామచంద్రం గౌడ్ కు వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్పు పలికారు. దేవుడు వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. వారితో పాటు సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఇనగంటి రామారావు, జూలపల్లి మాజీ సర్పంచ్, బొల్లపల్లి శంకర్ గౌడ్, అంబీరు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్ర శేఖర్, ఇనగంటి చిన్నారావు, మహమ్మద్ ముస్తాక్, మహమ్మద్ కలీముద్దీన్, కుక్క రవీందర్, మల్యాల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 26 (జనం సాక్షి);** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 22 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు, ఇద్దరికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు, 10మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయలు, ఒక్కరికి 2500 రూపాయల జరిమాన, 05 గురికి ఒక్కొక్కరికి 5000, ఒక్కరికి 7000 రూపాయల జరిమానలు విధిస్తు మేజిస్ట్రేట్ జయ శ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ట్రాఫిక్ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనం సాక్షి)** కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.52 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళల కోసం రూ.10 లక్షలతో మహిళా భవనం, పిల్లల సంక్షేమం కోసం రూ.12 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణానికి, అలాగే గ్రామ అభివృద్ధి కోసం రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహిళల సాధికారతపై దృష్టి సారించిన కాంగ్రెస్ పార్టీ, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరిచి కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి ద్వారా చిన్నారుల పోషణ, ఆరోగ్యంపై దృష్టి పెట్టడంతో పాటు, రహదారుల అభివృద్ధి ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుతారి రమేష్, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డీసిసి ఉపాధ్యక్షులు గంపప్రసాద్, ఐరేనీ సందీప్, దేవరాజు గౌడ్, గాల్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ సలీం,, భూమా గౌడ్, మహేష్, రాజబాబు గౌడ్ ,లింగ రెడ్డి, కిరణ్, బల్యాల సురేఖ సుదర్శన్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూతూ.. మంత్రంగా తునికలు కొలతలు

**నందిపేట్ జనం సాక్షి...** చిన్న చిన్న షాపులను తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్న వైనం: నందిపేట మండల కేంద్రంలో బుధవారం తూనికలు కొలతల అధికారులు కిరాణా షాపులలో తనిఖీలు చేసి ప్యాక్ చేసిన వస్తువులపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల అధికారి మాట్లాడుతూ... నందిపేట మండల కేంద్రంలో బుధవారం 10 కిరాణా షాపులపై తనిఖీలు చేయడం జరిగిందని, తూనికలు కొలతల పైన ముద్ర వేయించుకోని షాపులలో, అలాగే ప్యాకెడ్ ఐటమ్ల పైన తనిఖీ చేయగా 10 షాపులలోప్యాకెడ్ ఐటమ్ల ను గుర్తించామని, వారికి జరిమానా కూడా విధించడం జరిగిందని తెలిపారు. కానీ మండల కేంద్రంలో తూనికలు కొలతల అధికారులు తూ..తూ..మంత్రంగా అందు బాటులో ఉన్న చిన్న చిన్న కిరణా షాపులపై తనిఖీలు చేసి జరిమానా విధించి చేతులు దులుపుకుంటున్నారు. పెద్ద పెద్ద షాపింగ్ మాళ్ళను, రకరకాల ఎన్నో దుకాణాలను వదిలేస్తున్నారని, వారంత సంతలల్లో కూడా రకరకాల వస్తువులను ప్యాకేజీ రూపంలో ఎటువంటి ఎమ్మార్పీ తారీఫ్ల లేకుండా, నాణ్యతలేని వస్తువులను విక్రయాలు చేస్తున్నా, వారిపై చర్యలు తీసుకోవడం లేదని, అధికారులు పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఫర్నిచర్ రంగంలో యువతకు మరో మంచి అవకాశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనం సాక్షి)** అదనపు కలెక్టర్ మధుమోహన్ తెలిపారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ద్వారా ఫర్నిచర్ రంగంలో శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని. హైదరాబాద్‌లో ఫర్నిచర్ రంగంలో స్కిల్ ఇండియా కార్యక్రమం కింద, 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన 16 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారికి మూడు నెలల శిక్షణ ఇవ్వబడుతుంది. కోర్సు ఫీ: రూ. 5000 మాత్రమే. శిక్షణ కేంద్రం అంబర్‌పేట్, హైదరాబాద్‌మూడు నెలలపాటు ఇన్‌స్టాలేషన్ మరియు మెషీన్ ఆపరేషన్స్‌లో శిక్షణ పూర్తయిన తర్వాత, మల్టీనేషనల్ కంపెనీలలో ఆరు నెలల అప్రెంటీస్‌షిప్ అవకాశాలు లభిస్తాయన్నారు. కామారెడ్డి జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ సూచించారు. మరిన్ని వివరాలకు 7673976699 ఈ నెంబర్ కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ మధుమోహన్ ఛాంబర్‌లో టాలెంట్ మేనేజర్ పి. అన విలాసిని, శిక్షకుడు విశ్వనాధ మోహన్ కర పత్రాన్ని అందించారు.



# రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి చాటి చెప్పడానికే శాసనసభ్యుల క్రీడా పోటీలు

**ఎమ్మెల్యే ఆటలు.. సంస్కృతిగా ఉత్సాహాల నిర్వహణ**

**కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎంఎస్ రాజ్ ఠాకూర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** రాష్ట్రంలో విద్యార్థులు, యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, క్రీడలు పాటలు, సంస్కృతిక ఉత్సాహాల నిర్వాహణ కమిటీ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం ఈరోజు అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్, యశస్విని రెడ్డి, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు, భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 28న ప్రారంభం మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# కేశవపట్నం వారసంత వేలంపాట

## రూ.4.14 లక్షలకు హక్కులు దక్కించుకున్న బాలయ్య



**శంకరపట్నం మార్చి26(జనంసాక్షి)** :శంకర పట్నం మండలం కేశవపట్నం గ్రామప చాయతీ ఆవరణలో గురువారం వారసంత వేలంపాటను గ్రామపంచాయతీ అధికారులు నిర్వహి ంచారు. ఈ వేలంపాటకు గ్రామస్తులు, వ్యాపారులు ఆసక్తిగా హాజరయ్యారు. పదివేల రూపా యల దారవత్తుతో మొత్తం పదిమంది వేలంలో పాల్గొనగా, పోటీ ఉత్కంఠభరితంగా సాగింది.తీవ్ర పోటీ మధ్య ఇందుర్తికి చెందిన తోట బాలయ్య అత్యధికంగా రూ.4.14 లక్షలకు వారసంత హక్కులను దక్కించుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో జరిగే వారసం తను నిర్వహించే లీజు హక్కులు ఒక సంవత్సర కాలం పాటు ఉంటాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీఓ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆదాయ వనరులను పెంచేందుకు ఇలాంటి వేలంపాటలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఈ ఆదాయం ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సయ్య, సిబ్బంది, గ్రామ స్తులు పాల్గొన్నారు. వారసంత వేలంపాటను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చినందుకు గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులను అభినందించారు.

# గుడాల శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక 'కలం రత్న' పురస్కారం

**పత్రికా రంగంలో విశిష్ట సేవలకు ఘన గౌరవం**

**డబ్ల్యుజేఏ రాష్ట్ర నాయకుల అభినందనలు**



**గన్నేరువరం, మార్చి 26 (జనంసాక్షి):** పత్రికా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజేఏ) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గన్నేరువరం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, దిశ దినపత్రిక మండల రిపోర్టర్ గుడాల శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకమైన "కలం రత్న" పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్, వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి చేతుల మీదుగా గుడాల శ్రీనివాస్ అవార్డును అందుకోవడం విశేషంగా నిలిచింది. సమాజ సమస్యలను వెలికితీసే ధైర్యవంతమైన జర్నలిజం, ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, సహచర జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి, టీఆర్ఎస్ నాయకుడు నాలేశ్వరం శంకర్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్ తదితరులు గుడాల శ్రీనివాస్‌ను అభినందించారు. ఇదిలా ఉండగా, "కలం రత్న" పురస్కారం అందుకోవడం పట్ల డబ్ల్యుజేఏ రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రానా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, కార్యదర్శి శివనాథుని ప్రమోద్ కుమార్ అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథ రెడ్డి, కోశాధికారి చిట్టిమల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ తదితరులు గుడాల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడపల్లిలో అరైవ్ - ఆలైవ్ పై అవగాహన



**ఎడపల్లి, మార్చి 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది మంగల్ పాడు క్రాసింగ్ వద్ద గురువారం ట్రాఫిక్ పోలీసులు ఆరైవ్ – అలైవ్ పై అవగాహన కల్పించారు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను సైతం పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అనే విషయాన్ని గమనించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఏఎస్ఐ ఇలియాస్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువజన సంఘం ఆధ్వర్యంలో దుండ్రపల్లిలో కట్ట మైసమ్మ విగ్రహం పునః ప్రతిష్ఠ



**బోయినపల్లి మార్చి 26 (జనం సాక్షి )** దుండ్ర పల్లి గ్రామంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు.ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో శాంతి, ఐక్యత నెలకొనాలని, ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు యువత తీసుకున్న ఈ ముందడుగును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య, ఉపసర్పంచ్ గంగారెడ్డి, వార్డు సభ్యులు, కుల సంఘాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు, యువజన సంఘం సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**మల్లాపూర్ మార్చి26 (జనంసాక్షి)** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున విద్యుత్ సమస్యలపై ప్రజా బాట కార్యక్రమాన్ని మెట్పల్లి డివిజనల్ ఏ డి అమరేందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామంలోని క్షేత్రస్థాయి విద్యుత్ సమస్యలపై ప్రజా బాట లో భాగంగా ఈరోజు సింగిల్ ఫేస్ డి పి ఆర్ లను రానున్న వేసవికాలంలో సమస్యలు రాకుండా మూడు సింగిల్ ఫేస్ డి పి ఆర్ లను ఈరోజు వాటిని ఏడి అమరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 1912 లో సంప్రదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతవేణి కుమార్, లైనింగ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, లైన్మెన్ లక్ష్మణ్, శ్రీశైలం జూనియర్ లైన్మెన్ విద్యుత్ సిబ్బందితో పాటు. వార్డ్ మెంబర్లు ముత్యం, నరసయ్య, శేఖర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# పోతరవేని క్రాంతి ని సన్మానించిన ఈటెల



**మంథని, ( జనంసాక్షి ):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపల్ బోయిన్ పేట్ 6వ వార్డ్ నుండి సింహం గుర్తు నుంచిఇండిపెండెంట్ అభ్యర్థిగా భరిలో నిలిచి 670 ఓట్లు సాధించి పెద్దపల్లి జిల్లాలోనే అత్యంత భారీ రికార్డ్ 474 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతి ని తెలంగాణ తొలి ఆర్థికశాఖ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బోయిన్ పేట్ ప్రజలకు ప్రస్తుతం చేస్తున్న సేవలను తెలుసుకొని.. ఇలానే సేవలను చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఇంకా ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని ఆశీర్వదించారు.

## రోడ్డుకు ఇరువైపులు ఉన్న చెట్లను తొలగించిన

### గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్



వీణవంక మార్చ్ 26 (జనం సాక్షి) వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోచల్లూర్ నుండి మల్లారెడ్డిపల్లె వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డం ఉండడంతో గ్రామంలో బస్సు రావడానికి రాత్రి సమయంలో ప్రయాణం చేసే ప్రయాణికులకు పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఇబ్బంది కరంగా రోడ్డు ఉండడం గమనించిన మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్,రోడ్డుకు ఇరువైపులా చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్గం శ్రీనివాస్, మూడో వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్,ఐదో వార్డ్ మెంబర్ తడిగొప్పుల భవాని కుమారస్వామి ,గ్రామస్తులు నిమ్మల రాజయ్య,బండారి రవి,రాయనవేని తిరుపతి, చంద్రారెడ్డి, నిమ్మల కళ్యాణ్, తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కోరల్లో మొలంగూర్

### కావేరి సీడ్ ప్లాంట్ పొగతో ప్రజలు ఆందోళన

### చర్యలు తీసుకోవాలని డిమాండ్



శంకరపట్నం మార్చి26 (జనం సాక్షి):కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామం కాలుష్య సమస్యతో అల్లాడుతోంది. గ్రామ పరిసరాల్లో ఏర్పాటు చేసిన కావేరి సీడ్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ వాతావరణాన్ని తీవ్రంగా కలుషితం చేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ నుంచి వచ్చే పొగ కారణంగా గాలి నాణ్యత దెబ్బతిని, గ్రామంలో శ్వాస సంబంధిత సమస్యలు, అలర్జీలు, కళ్ల మండడం వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రతిరోజూ ప్లాంట్ నుంచి భారీగా పొగ విడుదల అవుతుండటంతో మొలంగూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో గాలి కాలుష్యం మరింత పెరిగి ప్రజలు తీవ్రమైన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి ప్లాంట్‌పై తనిఖీలు నిర్వహించి కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్లాంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కాలుష్య సమస్యపై అధికారులు స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని మొలంగూర్‌తో పాటు చుట్టుపక్కలగ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై వాలంటీర్లకు అవగాహన




కరీంనగర్ టౌన్ మార్చ్ 26 ( జనం సాక్షి )కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ 1 మరియు 3వ యూనిట్లు నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు మూడో రోజుకు చేరుకుంది.మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. సంజీవ్ ఆధ్వర్యంలో కొక్కెరకుంట, వన్నారం గ్రామాలలో చెట్లు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాలంటీర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. అలాగే సమాజంలో అవగాహన పెంపొందించే బాధ్యతను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొనసాగించాలని కోరారు. సేఫ్టీ డ్రైవింగ్‌పై కూడా వాలంటీర్లకు వివరించారు. ఈ ప్రత్యేక శిబిరం డాక్టర్ కే. అర్జున్, బి.ఎలిజిబెత్ రాణి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. రాజయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎం. సత్యప్రకాశ్, కట్టా వేణు, డాక్టర్ సోమనర్సయ్య, డాక్టర్ కొమురారెడ్డి, అనిల్, ఏ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి కొరత ఏర్పడకుండా చర్యలు

### నగర మేయర్ మహంకాళి స్వామి



గోదావరిఖని, జనంసాక్షి :వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడానికి నిధుల మంజూరుకై అంచనాలు తయారు చేసి సకాలంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఇటీవలి కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిష్కరించాలని అన్నారు. వీధి దీపాల నిర్వహణకు సంబంధించి ఎనర్జీ సేవింగ్ పై దృష్టి సారించాలని అన్నారు. వాహన మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి శానిటేషన్ సమస్యలను సత్వరమే పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ. గురువీర, ఇ ఇ . పి.వి. రామన్, డి.ఇ లు ఆఫ్తాబ్, శాంతి స్వరూప్, జగదీష్, షాబాజ్, ఎ. ఇ లు జమీల్, తేజస్విని,మీర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో రుద్రంగికి చెందిన మేస్త్రి రామయ్య దుర్మరణం



రుద్రంగి మార్చి 26 (జనం సాక్షి)రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఆంధ్ర మేస్త్రి దేవల్ల రామయ్య(55) బుధవారం రాత్రి ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో చనిపోయారు. వివరాల్లోకి వెళితే రుద్రంగి మండల కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా ఆంధ్ర నుంచి వచ్చి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్నారు ఆయన బుధవారం సాయంత్రం జగిత్యాల నుండి ఏసీ బస్సులో వారి సొంత గ్రామానికి కనిగిరి బయలుదేరుతున్న సమయంలో బస్సు యాక్సిడెంట్ కాగా ఒక్కసారి మంటలు చెలరేగడంతో దాదాపు 20 మంది అగ్నికి ఆహుతి అయినారు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. అందులో దేవల్ల రామయ్య మేస్త్రి ఉండడంతో రుద్రంగిలో గ్రామ ప్రజలు తెలిసినవారు రామయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం రామయ్య శ్రీరామనవమికి సొంత గ్రామానికి వెళ్లి అక్కడ జరిగే శ్రీరామనవమి తిరునాళ్లలో పాల్గొని యధావిధిగా తిరిగి వచ్చేవారని అందులో భాగంగానే శ్రీరామనవమి వేడుకకు వెళ్లడానికి బుధవారం జగిత్యాల నుండి బస్సులో ప్రయాణం చేస్తున్నారు ప్రయాణికులు అధిక సంఖ్య నిద్ర లో ఉన్న సమయంలో బస్సు ప్రమాదానికి గురికాగా అందులో రామయ్య సజీవ దహనం అయినట్లు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి పూర్తి వైద్య ఖర్చులు భరించాలి : సిఐటియు వినతి



కరీంనగర్ టౌన్ మార్చి 26 ( జనం సాక్షి )కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూరులో వీధి దీపాల మరమ్మతులు నిర్వహిస్తున్న సమయంలో సాయువేణి శివకృష్ణ అనే కార్మికుడు విద్యుత్ ప్రమాదానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అతని పూర్తి వైద్య ఖర్చులను మున్సిపల్ శాఖ భరించడంతో పాటు, తిరిగి విధుల్లో చేరే వరకు జీతం చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) విజ్ఞప్తి చేసింది. కమిషనర్ తక్షణం స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో ఫోన్‌లో మాట్లాడి, కార్మికుడికి తగిన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల సమయంలో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రమాద బీమా పాలసీ ప్రీమియంను తక్షణం చెల్లించి కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, యూనియన్ నాయకులు రామచంద్రం, రాజేశ్వర్, నాగరాజు, రామన్న, చంద్రమౌళి, ఆర్.నరేష్, ఎం.మహేందర్, డి.రవి, జి. పరుశురాం, ఎం.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులను అందుకున్న బోధన్ ఉమ్మడి మండలాల గ్రహీతలు

బోధన్, మార్చి 26 ( జనంసాక్షి ) : వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్, వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో జాతీయ అవార్డుల పురస్కారంసాలూర మండల కేంద్రానికి చెందిన రైతు ఇల్లెపు గంగారాం పుడమిపుత్ర జాతీయ అవార్డు, బోధన్ పట్టణానికి చెందిన చిత్రకారిణి ఎర్రోల్ల అవంతి కి బాపు చిత్ర కళారత్న జాతీయ అవార్డు, కరాటే మాస్టర్ పల్లవికి ఝాన్సీలక్ష్మీబాయి శౌర్య పురస్కారం గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మధుకర్ వైద్యుల, కోశాధికారి సుమలత,కార్యదర్శి లింబూరి లక్ష్మణ్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో ఉచిత ఆరోగ్య శిబిరం

ఎడపల్లి, మార్చి 26 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రజా పాలనలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు శిబిరంలో 230 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్త్రీల వైద్య నిపుణులు, పిల్లల నిపుణులు, ఎముకలు, కీళ్ల విభాగం నిపుణులు, దంత విభాగం, కంటి విభాగంతో పాటు జనరల్ మెడిసిన్ అందించారు. రోగులకు ఉచితంగా ల్యాబ్ పరీక్షలను సైతం అందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఉప వైద్యాధి కారిని డాక్టర్ సమత, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినీత్ రెడ్డి, వైద్యులు, మహిళా సమాఖ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉచిత డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ

**○ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి**

**○ తెలుగు ఏఐ క్యాంపస్ ఫౌండర్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ట్రైనర్ గజ్జెల అశోక్**



**రామడుగు(జనంసాక్షి):**
తెలుగు ఏఐ క్యాంపస్ ఆధ్వర్యంలో 10 రోజుల ఉచిత డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఫౌండర్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ట్రైనర్ గజ్జెల అశోక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ యువతకు ఉపయోగపడేలా రూపొందించబడిందని, ప్రస్తుత డిజిటల్ యుగంలో అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమన్నారు. ఈ కోర్సులో సోషల్ మీడియా మార్కెటింగ్, గూగుల్ అడ్స్, కంటెంట్ క్రియేషన్, లీడ్ జనరేషన్ వంటి ముఖ్యమైన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించబడుతుందన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా పూర్తిగా ఉచితంగా ఈ శిక్షణ అందించబడుతుందని తెలిపారు: "గ్రామీణ యువతకు డిజిటల్ నైపుణ్యాలు అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు సృష్టించడం మా ముఖ్య లక్ష్యమని, శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఆదాయం పొందే మార్గాలను నేర్చుకోవచ్చు" అని పేర్కొన్నారు.విద్యార్థులు, గృహిణులు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్, సేల్స్ మార్కెటింగ్ రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమానికి అర్హులని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు ఒక కొత్త దిశలో మార్గదర్శనం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.ఆసక్తి గల వారు 9989237381 నంబరులో వెంటనే సంప్రదించాలని తెలిపారు.

# ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నాలు**



**రామడుగు(జనంసాక్షి):**
ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని డివిజన్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ఒకే సంస్థలో రెండు విధాల సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ సుమారు 19,000 మంది ఆర్టిజన్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మేనేజ్‌మెంట్ తక్షణమే ఈ వివక్షను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు సంస్థలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులతో సమానమైన సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అనేక సంవత్సరాలుగా సంస్థపై ఆధారపడి విధులు నిర్వహిస్తున్న ఈ వర్కర్లు లైన్మెన్లతో సమానంగా ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. ప్రమాదాల్లో మరణాలు, అంగవైకల్యాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, వారిని తక్షణమే సంస్థల్లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 30న డివిజన్ ఆఫీస్ ముందు ధర్నా, సర్కిల్ ఆఫీస్ కార్యాలయం ముందు వంట వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని, అలాగే వచ్చే నెల 07న వరంగల్‌లోని ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాష్ట్ర కన్వీనర్ చందర్ సింగ్ ఠాగూర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గుగులోతు శివకృష్ణ , వెలిశెట్టి రమేష్, అటికేటి రవీందర్, మద్దెల శ్రీనివాస్ , గన్ను నరేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, పురుమల్ల సంతోష్ , పరిశరాములు, అనంతరెడ్డి, వేణు, చంద్రశేఖర్, శ్రీకాంత్, విజయ్, కృష్ణ, శ్రీనివాస్ నాయక్, హరీష్, మహిపాల్, గంగయ్య, బాబు, అనీల్ ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యం రిజిస్ట్రేషన్ కోసం ఈడిఐఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలి

**జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ హనుమంతు**

ఎల్లారెడ్డిపేట, మార్చి 26, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని ఆర్ఎఎంపి ప్రాజెక్ట్ కింద, జిల్లా పరిశ్రమల కేంద్రం డిఐసి రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఈడిసి బృందం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి హనుమంతు ఎమ్ఎస్ఎమ్ఇలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలో వివరించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను సూచించారు. ప్రతి ఎమ్ఎస్ఎమ్ఇ తప్పనిసరిగా ఈ సర్టిఫికెట్ పొందాలని ఈ రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని తెలిపారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కోసం సహాయం కావాలనుకునే వారు కలెక్టరేట్‌లోని ఈడిసి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గెస్ట్ ఫ్యాకల్టీగా బి. విజయ్ కుమార్ ఫెసిలిటేటర్, జి వంశీకృష్ణ పాల్గొని ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతపై పాల్గొనేవారికి క్లుప్తంగా దాని ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడిసి మేనేజర్ కె. జయంత్, అసిస్టెంట్ మేనేజర్ టి. వెంకట శివసాయి పాల్గొన్నారు.

## అశ్విని ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ స్వామికి ప్రశంస పత్రం



**ఎల్లారెడ్డిపేట, మార్చి 26, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలో 47 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో రాణిస్తున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన అశ్విని హస్పిటల్ వైద్యులు జి. సత్యనారాయణ స్వామిని జిల్లా కలెక్టర్ గరీమ అగ్రహాల్ ప్రశంసా పత్రంతో పాటు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. టిబి విముక్త్ అభియాన్ (కేంద్ర ప్రభుత్వ) పథకం కింద ఎల్లారెడ్డిపేటకు చెందిన అశ్విని ఆసుపత్రి వైద్యులు జి. సత్యనారాయణ స్వామి 60 మంది టిబి వ్యాధితో బాధపడుతున్న వారికి 4000 రూపాయల విలువచేసే న్యూట్రిషన్ కిట్లను ఆరు నెలల పాటు ఉచితంగా వైద్యులు తమ సొంత ఖర్చులతో అందిస్తుండడంతో అశ్విని ఆసుపత్రి వైద్యులు జి. సత్యనారాయణ స్వామి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం పట్ల ఎల్లారెడ్డిపేట మాజీ జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్, తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, గొల్లపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ కొండ ఆంజనేయులు గౌడ్, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలి

**○ కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తి చేయాలి**

**○ రామడుగు మండలంలో దెబ్బతిన్న రోడ్ల మరమత్తుకు నిధులు మంజూరు చేయాలి**

**○ చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి**

**○ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు(జనంసాక్షి):**
చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసెంబ్లీలో మాట్లాడారు. ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో నీటి సమస్య ఉందని. సమస్యను పరిష్కరించడానికి కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తిచేయాలని కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే కొండగట్టుతో పాటు, పక్కనే ఉన్న జేఎన్టీయూ కళాశాల తో పాటు పలు గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బంది ఉండదని సభ దృష్టికి తీసుకువచ్చారు. చొప్పదండి నియోజకవర్గం తో పాటు, వేములవాడ నియోజకవర్గానికి సాగునీరు అందించే నారాయణపూర్ రిజర్వాయర్ నీటితో నింపిన క్రమంలో కట్ట కింద ఉన్న గ్రామస్తులు నిత్యం పాములు, తేళ్లు, విష కీటకాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కట్ట ఎత్తు పెంచడంతోపాటు, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం అందజేయాలని, నారాయణపూర్ కుడి కాలువను పూర్తిచేయాలని కోరారు. రామడుగు మండలంలోని మోతే రంగసాయిపల్లి, రుద్రారం గ్రామాల రోడ్డు పూర్తిగా దెబ్బతిందని. రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఈ నెల 29న ఏకలవ్య మోడల్ పాఠశాల ఎంట్రన్స్ పరీక్ష



**ఎల్లారెడ్డిపేట, మార్చి 26, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో గల 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలో ఈ నెల 29న 6వ తరగతి ప్రవేశ పరీక్ష జరుగుతుందని అందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాలలో గల ఇఎమ్ఆర్ఎస్ పాఠశాలలో కూడా ప్రవేశ పరీక్ష ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని గురువారం మండల విద్యాధికారి జి. కృష్ణహరి తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో https://tesemrs. telangana. gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష ఉదయం 10:30 గంటల నుండి 12 : 30 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులకు 9:30 నిమిషాలకు పరీక్ష హాల్లోకి ప్రవేశం ఉంటుందని దుమాల సెంటర్‌కు చెందిన అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని మండల విద్యాధికారి జి. కృష్ణహరి సూచించారు. పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..

**40లక్షల రూపాయల విలువ చేసే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..**

**బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధరి**

**చిగురుమామిడి మార్చి26 (జనంసాక్షి):**
గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బొమ్మనపల్లి గ్రామసర్పంచ్ కొంకట మౌనిక తెలిపారు.గురువారం బొమ్మనపల్లి గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నుండి మంజూరైన 40లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.9వ వార్డులో భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను సర్పంచ్ కొంకట మౌనిక ప్రారంభించారు.గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగంటి సత్యం రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి ఆదర్శ్,మామిడి కుమార్ గౌడ్, మామిడి రమేష్,మేడదుల కొమురయ్య,మిట్టపల్లి సన్నీ, మాతంగి అనిల్,తదితరులు పాలొగొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు గుళ్ల అంజన్ కుమార్ కు ప్రొఫెసర్ జయశంకర్ జీవన సాఫల్య జాతీయ పురస్కారం



**పెద్దపల్లి,మార్చి 26 (జనంసాక్షి) :** విద్యారంగంలో రాణిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గుళ్ల అంజన్ కుమార్ కు ప్రొఫెసర్ జయశంకర్ జీవన సాఫల్య జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి 33వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ భాష శాశ్వత శాఖ తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం ఈ అవార్డును ప్రధానం చేశారు. గుళ్ల అంజన్ కుమార్ తెలంగాణ జీవశాస్త్ర ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా, నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా, సామాజిక సేవా కార్యకర్తగా, ఆల్ గవర్నమెంట్ ఎలక్షన్లలో మాస్టర్ ట్రైనర్ గా, నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ బ్రాండ్ అంబాసిడర్ గా, జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్టూడెంట్ మోటివేటర్ గా ఉత్తమ సేవలు అందిస్తున్నారు. జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు అంజన్ కుమార్ కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.

## 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలి

నిర్వహించే కార్యక్రమానికి ప్రజలకు స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ, వివిధ శాఖలలో ఏమైనా ఆస్తుల పంపిణీ ఉంటే ఆరోజు పెట్టుకోవాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**మల్యాల మార్చి 26 (జనంసాక్షి)** రాంపూర్ గ్రామానికి చెందిన రెబ్బ నర్సయ్య సర్పంచ్ భర్త బద్దం తిరుపతి రెడ్డి ని తనకు రావలసిన డబ్బుల గురించి అడుగగా కోపాకిని వచ్చి చేతితో కొట్టి, తిట్టినాడని ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## ఈ నెల 31న జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

### జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్



**పెద్దపల్లి,మార్చి 26(జనంసాక్షి) :** తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 31వ తేదీన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలకు అర్హులని, మార్చి 31న మంగళవారం ఉదయం 10:00 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానం లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని, మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నిర్ణీత సమయానికి మైదానానికి చేరుకోవాలని, ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు,ఆధార్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తాజా కుల ధృవీకరణ పత్రం, ఒక సెట్ ఒరిజినల్,జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని,4వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించి ఉండాలి, 31.08.2026 నాటికి వయస్సు పరిగణనలోకి తీసుకోబడుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఉరి వేసుకొని వృద్ధుని ఆత్మహత్య

**మల్లాపూర్ మార్చి26 (జనంసాక్షి)** గురువారం రోజునబొమ్మేన నర్సయ్య ఇంటి వద్దనే ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఆయన భార్య ఫిర్యాదురాలు బొమ్మేన హనుమక్క బొమ్మేన నర్సయ్య తండ్రి ఎల్లయ్య, 75 సంవత్సరాలు మాదిగ గ్రామము చిట్టాపూర్ గతంలో సపాయి పనిచేసి అనారోగ్య సమస్యలు బీపీ , షుగర్ మరియు రెండు కాళ్లకు పుండ్లు అయి వాటి కారణంగా రోజు బాధ పడుతూ ఇంటి వద్దనే ఉంటాడు .తేదీ:24/03/2026 రోజున సుమారు రాత్రి 07:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. మృతుడి కొరకు తన కుటుంబ సభ్యులు వెతకగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. అలానే వెతుకుంటూ ఉండగా ఈరోజు తేదీ :26/03/2026 రోజున ఉదయం సుమారు 07 గంటల సమయంలో చిట్టాపూర్ గ్రామ శివారు మాదిగ సంఘం వారికి సంబంధించిన ఖాళీ స్థలంలో పొదల్లో చెట్టు కి ఉరిపెట్టుకొని కనబడిగా కట్లు విప్పి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడు గత కొంత కాలంగా బీపీ షుగర్ మరియు కాళ్ళ కి పుండ్లు వంటి సమస్యలతో బాధపడుతూ పొదల్లో ఉన్న చెట్టు కి నైలాన్ తాడుతో తనకు తానుగా ఉరి పెట్టుకొని చనిపోయినాడు అని మృతుడి భార్య బొమ్మేన హనుమక్క లి/ని నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా మల్లాపూర్ ఎస్సై అనిల్ యాదవ్ తెలిపినారు.

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కవ్వంపల్లి కొండయ్య



**ఎలిగేడు,మార్చి 26 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి కొండయ్య దళిత హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా దళితులు అనేక ఇబ్బందులు ,అవమానాలకు గురి అవుతున్నట్లు కొండయ్య ఆవేదన వ్యక్తం చేసారు దళిత హక్కుల కోసం పోరాడుతాన ని తెలిపారు.

## గాలి కుంటూ వ్యాధి నివారణ కోసం టీకా కార్యకమం

**ఎలిగేడు,మార్చి 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారము గాలి కుంటూ నివారణ కోసం పశువులకు టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 70 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్,పశు వైద్యురాలు ఝాన్సీ,ఉప సర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్,పంచాయతీ కార్యదర్శి హరిబాబు,వెటర్నరీ అసిస్టెంట్ శంకర్,గోపాల మిత్ర సమ్మయ్య ,వార్డు సభ్యులు ఎడ్ల సతీష్,మద్దపల్లి అనిత,గుడికందుల చంద్రకళ,రైతులు,తదితరులు ఉన్నారు.



## సింగరేణి కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఉద్యమానికి సిద్ధం కండి

### ఆత్మీయ సమ్మేళనంలో టీబీజీకే అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 26 (జనంసాక్షి):** సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయడమే కాకుండా సంస్థనే నిండా ముంచే పనే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కార్మిక సంఘాలు వ్యవహరిస్తున్నాయని టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఆర్జీ–2 డివిజన్ ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. టీబీజీకెఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ ఇలా సమ్మేళ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం చాలా మంచి పరిణామమని అభినందిస్తూ. సింగరేణిలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న తీరుని సింగరేణిలో గెలిచిన ఏఐటియుసి, ఐఎన్టియు సి సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వంతో, మేనేజ్మెంట్తో కలిసి తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ కార్మికులందరూ ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గతంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధికారుల్లో ఉన్నప్పుడు 70కి పైగా హక్కులు కార్మికులకు కోసం సాధించడం జరిగిందని, అందులో భాగంగా పోయిన వారసత్వ ఉద్యోగాలను కూడా మెడికల్ ఇన్వాల్యుయేషన్ ద్వారా తీసుకువచ్చి 115 మెడికల్ బోర్డులు నిర్వహించి 14 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య నియామకాలలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగాయని వాటిపై సిబిఐ ఎంక్వయిరీ జరుగుతుందని అందుకే మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని కారణాలు చెబుతూ కార్మికులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. కంపెనీకి రావలసిన బకాయిలు కూడా చెల్లించకుండా రెండేళ్లలో సింగరేణి బకాయిలు రెండు వందల శాతం పెరిగి 54 వేల కోట్లు సింగరేణికి చెల్లించాల్సి ఉందని, జీతాలు కూడా ఇచ్చే పరిస్థితిలో లేకుండా సింగరేణిని దివాలా పట్టిస్తున్నారని ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు కాంగ్రెస్కి మద్దతు పలుకుతున్నారన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో నాలుగు బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని ప్రభుత్వ రంగ సంస్థలు వేళల్లో పాల్గొనకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కూడా టెండర్లో పాల్గొంటుందని చెప్పడంలోనే సింగరేణిని పూర్తిగా కాంట్రాక్టు పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తుందన్నారు. కార్మికులందరూ రాబోయే రోజుల్లో సింగరేణి సజీవంగా ఉండాలంటే గెలిచిన ఏఐటియుసి ఐఎన్టీయూసీ సంఘాలను సింగరేణిలో మనుగడ లేకుండా చేయాలని ఎప్పుడూ ఎలక్షన్స్ వచ్చినా కార్మికులంతా ఐక్యంగా టీబీజీకెఎస్నే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి నాయకులు నూనె కొమరయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ. సత్యం, చెల్పూరు సతీష్, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య, సురేందర్, ముసుకుల అనిల్ రెడ్డి, మామిడి తిరుపతి, కర్క శ్రీనివాస్, రవితేజ, సయ్యద్ హమీద్, హరిప్రసాద్, కే. నారాయణ రెడ్డి, బొడ్డు రమేష్, వెంకటేష్, దాసరి శ్రీనివాస్. శశాంక్, సంపత్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసు, బుర్రి రమేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో భద్రాద్రి వైభవం

## మహాశక్తి ఆలయంలో రామయ్య పెళ్లికి అద్భుత ఏర్పాట్లు!"

- భద్రాద్రి తరహాలో కరీంనగర్ మహాశక్తి ఆలయంలో అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి పెళ్లి వేడుకలకు సన్నాహాలు
- భద్రాద్రి తరువాత ఆ స్థాయిలో ఏర్పాట్లుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం
- ఒకేసారి 25 వేల మందికి అన్న ప్రసాదాలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు
- సీతారామచంద్రుడి పెళ్ళికి పెద్ద ఎత్తున తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు





**కరీంనగర్ బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి):** తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు పేరు వినగానే తక్కున భద్రాచలం గుర్తుకొస్తుంది. అత్యంత అంగరంగ వైభవంగా భద్రాద్రిలో శ్రీ సీతారామచంద్రస్వామి దంపతుల పెళ్లి వేడుకలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆ పెళ్లి వేడుకలను స్వయంగా వీక్షించేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా భద్రాద్రి వెళతారు. ఇప్పుడు భద్రాద్రి తరువాత ఆ తరహాలో సీతారామచంద్రస్వామి వేడుకలు జరిపేందుకు కరీంనగర్ వేదికగా మారింది. సాధారణ ప్రజలు నిర్వహించే పెళ్లి వేడుకల తరహాలోనే కరీంనగర్ లో రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామిజీ ఆశీస్సులతో ముగ్గురమ్మలు కొలువైన శ్రీ మహాశక్తి ఆలయాన్ని రామయ్య, సీతమ్మ పెళ్లి వేడుకల కోసం అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

**చలువ పందిళ్లు..తప్పట్లు..తాళాలు..తలంబ్రాలు రడీ**

పెళ్లంటే పందిళ్లు, తప్పట్లు, తాళాలు, తలంబ్రాలు అనే నానుడిని నిజం చేస్తూ అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఇక తప్పట్లు, తాళాలు సరేసరి. ఒకేసారి 25 వేల మంది భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్లను అమర్చారు. సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ వేద పండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేయనున్నారు. ఉదయం 9 గంటలకు సీతారామచంద్రుడి పెళ్లి వేడుకలు ప్రారంభం కానున్నాయి. వేడుకలు నిర్వహించే అర్చకులు సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఒక్కో ఘట్టాన్ని వివరించనున్నారు. మధ్య మధ్యలో స్వామి వారికి గాన సేవ చేస్తారు.

**విశాలమైన పెళ్లి పందిరి...తీరొక్క పూలతో అలంకరణ**

రామయ్య - సీతమ్మ పెళ్లి వేడుకల కోసం శ్రీ మహాశక్తి ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలతో ముస్తాబు చేస్తున్నారు. తీరొక్క పూలతో దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు. విద్యుత్ కాంతులతో ధగధగలాడేలా ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. విశాలమైన పెళ్లి పందిరిని ఏర్పాటు చేసి పూలతో అలంకరిస్తున్నారు.

**కూలర్లు, మజ్జిగ, మంచినీళ్లు సిద్ధం..**

ఎండాకాలం కావడంతో నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు, చిన్నారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కూలర్లను ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ప్రతి ఒక్క భక్తుడి దాహార్తిని తీర్చేందుకు మంచి నీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు.

**25 వేల మందికి సరిపడా ఘుమఘుమలాడే వంటకాలు రడీ**

శ్రీ మహాశక్తి ఆలయంలో సీతమ్మ - రామయ్య పెళ్లి వేడుకలకు హాజరయ్యే భక్తులకు భోజన, ప్రసాదాలు సైతం అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 25 వేల మంది భక్తులు నవమి వేడుకలకు హాజరవుతారని అంచనా వేస్తున్న ఆలయ నిర్వాహకులు అందరికీ సరిపడా భోజనాలు, ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. పెళ్లి సమయంలో ఏ విధంగా భోజనాలను సిద్ధం చేస్తారో, అదే తరహాలో మూడు రకాల కూరలు, సాంబార్, పెరుగు, స్వీట్, పులిహోర సహా ప్రత్యేక వంటకాలను వడ్డించేందుకు సిద్ధమయ్యారు. భక్తులకు భోజన సమయంలో క్యూ కట్టే పనిలేకుండా 5 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేసి గురువారం రోజు రాత్రి నుండే వంటలు ప్రారంభించనున్నారు.

**సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు తరలిరండి**

కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి పెళ్లి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. శ్రీరామ నవమి వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ ఇబ్బందుల్లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులందరికీ వేదపండితుల ఆశీర్వచనంతోపాటు తలంబ్రాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం - ప్రజల ఆందోళన!

## హామీ ఇచ్చే వరకు లారీలను పోనిచ్చేది లేదని ఇసుక రీచుల వద్ద ఉద్రిక్తత..



**వీణవంక మార్చ్ 26 (జనంసాక్షి):** వీణ వంక కారును అడ్డుపెట్టి ఇసుక లారీ లను గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన గురు వారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. వీణవంక మండల లోని రెడ్డిపల్లి గ్రామం నుండి పోతిరెడ్డిపల్లి, కొండపాక ఇసుక రీచుల నుండి అధిక ఓవర్ లోడుతో లారీల ద్వారా ఇసుక రవాణా జరుగుతుంటుంది. ఈ ఇసుక లారీ ల రవాణాతో రోడ్లపై లేచిన దుమ్ము, ధూళితో గ్రామస్తులు రోగాలతో ఇబ్బంది పడుతున్నారని లారీలను అడ్డుకొని గ్రామస్తు లు ఆందోళన చేశారు, అంత కాకుండా ఇసుక ఓవర్ లోడ్ లారీలతో రోడ్లని చెడిపోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వ సంబంధించిన ఉన్నత అధికారులు ఇసుక క్వారీల నుంచి తమ గ్రామం మీదుగా కాకుండా వేరే మార్గం ద్వారా పంపే ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని గ్రామస్తు లు తెలిపారు. గ్రామస్థులు ఇబ్బంది పడు తున్నామని ఫిర్యాదు చేయడంతో గతంలో దుమ్మును నివారించేందుకు ట్రాక్టర్ నీటి ట్యాంకర్లు ద్వారా నీరును రోడ్ల పైన చళ్ళు తుండే వారు. కొన్ని రోజుల నుండి ఎండలు విపరీతంగా కావడంతో దుమ్ము వెదజల్లు తున్న నీటి చల్లే నీటి ట్యాంకర్లు రాక పోవడంతో గ్రామస్తులు కారు ను అడ్డుపెట్టి లారీలను నిలిపివేశారు. దీంతో జమ్మికుంట నుండి కరీంనగర్ వైపు వెళ్ళే వాహన దారు లు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఇసుక రీచుల అధికారులతో గ్రామస్థులను పోలీసులు మాట్లాడించినప్పటికీ, దుమ్మును నివారించేం దుకు సంబంధించిన అధి కారులు స్పష్ట మైన హామీ ఇవ్వాలని పట్టు బట్టడంతో గ్రా మస్తులు హామీ ఇచ్చే వరకు ఇసుక లారీ లను నడపకుండా అడ్డుకుంటా మని గ్రామ స్తులు సంబంధించిన అధికారులకు తెలియజేశారు.

# ఈనెల 28న సుందరగిరిలో గొర్రెల,మేకల వారసంతకు వేలం

## వేలంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్న సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి..

## గతంలో 7లక్షలు పలికిన వారసంత




**చిగురుమామిడి మార్చి26 (జనంసాక్షి):** మండలంలోని సుందరగిరి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఈనెల 28న శనివారం ఉదయం 10గంట లకు 2026-2027 సంవత్సరానికి గాను గొర్రెల మేకల వారసంత వేలం వేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష వెంకటరమణారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్ లు మాట్లాడుతూ 28న జరిగే టెండర్ లో టెండర్ దారులు పెద్ద మొత్తంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు. గతంలో వేసిన వారసంతలో దాదాపు 30మందికి పైగా టెండర్దారులు పాల్గొని 7లక్షలకు కైవసం చేసుకున్నారని గుర్తు చేశారు. వారసంత అంగడి వేలంలో పలు షరతులను పెట్టినట్లు పేర్కొన్నారు. వారసంత వేలంలో పాల్గొనే ముందు 50వేల రూపాయలు డిపాజిట్ చేయలని,వారసంత వేలంలో పాల్గొనే సభ్యుల డిపాజిట్ నుండి 2వేల నాన్ రిఫండబల్ అమౌంట్ గా నిర్ణయించడం జరిగింద న్నారు. వారసంత వేలంలో హెచ్చు పాటదారుడి డిపాజిట్ మినహా మిగతా వారి డిపాజిట్ వాపస్ ఇస్తామని,వారసంత వేలం పూర్తయిన వెంటనే వేలము పాటలో సగం రూపాయలు చెల్లించి రశీదు పొందలన్నారు. మిగతా సగం రూపాయలు అక్టోబర్ వరకు (6మాసము లకు)2026వరకుపూర్తిరూపాయలుచెల్లించిరశీదుపొందాలన్నారు. రసంత వేలంలో సరి యగు పాట రానియెడల వారసంత వేలం వాయిదా వేయనున్నట్లు చెప్పారు. వారసంత మద్దతు తేదీ 01.04.2026 నుండి 31.3.2027వరకు మాత్రమేనని చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యాలయ అనుమతితో ఇతర షరతులు వర్తిస్తాయని సర్పంచ్ వివరించారు.

### గంభీరావుపేట తాసిల్దార్ కార్యాలయంలో

# సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది..?

**సమాచారాన్ని అందించే అధికారుల నిర్లక్ష్యం..**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మాల మహానాడు అధికార ప్రతినిధి రఘు..**

**గంభీరావుపేట మార్చి 26(జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది? సమాచారాన్ని అందించే ప్రయత్నం లో అధికారుల నిర్లక్ష్యం!గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో పౌరులకు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడానికి సంప్రదించాల్సిన సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు , హోదా , ఫోన్ నంబర్ల ను తెలిపే బోర్డు ఖాళీగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల పౌరులకు శాపంగా మారింది. కార్యాలయ ఆవరణలో ఉన్న సమాచార బోర్డుపై అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు లేకపోవడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిట్ల రఘు మాట్లాడుతూ.. "సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి మరియు అప్పీలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. కానీ గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న బోర్డుపై కేవలం హోదాలు మాత్రమే



రాసి, పేర్లు మరియు నంబర్లు ఉండాల్సిన చోట ఖాళీగా వదిలేశారు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట"అని విమర్శించారు ఇప్పటికైనా అధికార ఫోన్ నెంబర్లతో సహా బోర్డుపై ఉంచాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లు గారి నర్సా గౌడ్‌కు సన్మానం



**గంభీరావుపేట మార్చి 26 (జనంసాక్షి);** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆమేభర్త మల్లు గారి నర్సా గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా తిమ్మాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి తిమ్మాపురం ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ముదిరాజ్ నమలికొండ సత్తయ్య రాజు తిరుపతి రమేష్, ఆంజయ్య తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## శనగ కొనుగోలు పరిమితి పెంచాలి

**కల్దుర్కి మహాజన సభలో రైతుల ఏకగ్రీవ తీర్మానం**

**బోధన్, మార్చి 26 ( జనంసాక్షి ) :** శనగ కొనుగోలు కేంద్రాలలో ఎకరంకు 10 క్వింటాళ్ల వరకు పరిమితి పెంచాలని కల్దుర్కి మహాజన సభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం మహాజన సభను పర్సనల్ ఇన్చార్జి గుండారం అరుణ్ కుమార్ అధ్యక్షతన సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసచారి వార్షిక ఆదాయం జమా ఖర్చులు వివిధ రకాల ల సంఘం చేసిన కొనుగోలు ద్వారా వచ్చిన లాభం గురించి చదివి వినిపించారు. అయితే రైతులు మాట్లాడుతూ శనగ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం విధించిన పరిమితిని ఎకరంకు 10 క్వింటాళ్ల వరకు పెంచాలని తీర్మానించారు. అలాగే సహకార సంఘం ఆవరణలో సీసీ వేయాలని కోరారు. అంతేకాకుండా ధాన్యం, మొక్కజొన్న కోతలు ప్రారంభమైనందున కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస చారి, సంగం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోను అందజేత



**గంభీరావుపేట మార్చి 26 (జనంసాక్షి);** పోగొట్టుకున్న మొబైల్ ఫోను ఈసీఐఆర్ తో గుర్తించి బాధితునికి ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు వివరాల్లోకెళ్తే రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలోని దోసల గూడెం కాలనీకి చెందిన మద్దుల అనిల్ కుమార్ తండ్రి అంజయ్య అను బాధితుడు చాలా రోజుల కింద ఫోను పోగొట్టుకున్నాడని తెలుపగా గురువారం రోజు ఈసీఐఆర్తో గుర్తించి బాధితునికి ఫోను అందజేశారు, బాధితుడు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.



## నవోదయ సీటు సాధించిన విద్యార్థికి అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సన్మానం

**మల్లాపూర్ మార్చి26 (జనంసాక్షి)** మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల నవదీప్ యాదవ్ ఇటీవలే వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్ష లో సీటు సాధించిన సందర్భంగా నవదీప్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో మల్లాపూర్ మండల అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు సంగ గంగరాజం, జిల్లా కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజ గంగారం, తొట్ల మహేందర్, జక్కుల మధు, బుర్రి మల్లేష్, సంపతి హరీష్, బుర్రి సతీష్, సౌకాని శ్రీను, రెబ్బస్ అభి, దానవేణి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత ప్రచారం.. జనం బారులు



**మంథని, ( జనంసాక్షి ) :** అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం తారస్థాయి చేరడం, గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత వస్తుందన్న ప్రచారంతో గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ చంద్ర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద వందలాదిమంది గ్యాస్ కోసం బారులు తీరారు. జనం పెద్ద సంఖ్యలో రావడం, రహదారి మొత్తం జామ్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో బయట కౌంటర్ ఏర్పాటు చేసి రసీదులు పంపిణీ చేయించారు.



## 'జనం'సాక్షిగా

# భక్తులకు ఊరట..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 26 (జనంసాక్షి) :** నేడు శ్రీరామ నవమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అంచనాతో ఆలయ అధికారులు చెరువులోని పార్కింగ్ స్థలంలో చలువ పందిర్లు వేశారు. ఈ చలవ పందిర్లలో వాహనాలు నిలుపుతున్నారని జనం సాక్షి వార్త ప్రచురించగా స్పందించిన ఆలయ అధికారులు చలువ పందిర్ల చుట్టూ భక్తుల సౌకర్యం కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు.



# జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం అత్యవసర సమేవేశం

**◆పాలకవర్గం ప్రవేశపెట్టిన 32 అంశాలకు ఆమోదం.. ◆మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్..**

**జమ్మికుంట, మార్చి 26 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్,మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల రిపేర్,వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు,పారిశుధ్య, వాటర్ సప్లై,ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్ని పార్క లలో లైటింగ్ ఏర్పాటు,స్ట్రీట్ లైట్స్ కోనోగోలు,హమాలి సంఘనీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను ప్రవేశపెట్టి పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు తెలిపిన వార్డులలో ఉన్న సమస్యలను,పారిశుధ్య కార్మికులు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి



అహ్మద్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి,ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్,రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ ,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.